నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023

SURYAPET

పేజీలు : 12
PAGES


## మ్యానిఫెస్టో ఎన్నిసార్లు మార్చినా

# కాంగ్రెస్ ఖతమే



సూర్యాపేటలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

ఆ పార్టీ గెలిచేది లేదు.. సచ్చేది లేదు..అందుకే గాలి హామీలు

కాంగ్రెస్‌పై మండిపడిన మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

21న సీఎం కేసీఆర్ పర్యటన కోసం స్థలాల పరిశీలన

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 సీట్లు బీఆర్ఎస్‌వేనని వెల్లడి

అంతకుముందు ఆర్యవైశ్యులు, మహిళలు, యువతతో ఆత్మీయ సమ్మేళనాలు

కాంగ్రెస్, బీజేపీ నుంచి పెద్దసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరికలు

'ఎలాగైనా అధికారంలోకి రావాలనే దురాలోచనతో కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన మ్యానిఫెస్టోను మార్చింది. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను కాపీ కొడుతూ వాటినే కొనసాగించేలా మ్యానిఫెస్టోను రూపొందించింది. కాంగ్రెస్ ప్రచారాల్లో ప్రజల నుంచి స్పందన కరువవడమే ఇందుకు కారణం. ఎన్నిసార్లు మ్యానిఫెస్టోలు మార్చినా కాంగ్రెస్ ఖతం అవడం ఖాయం' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఈ నెల 21న సూర్యాపేటలో సీఎం కేసీఆర్ పర్యటనను పురస్కరించుకొని శుక్రవారం ఆయన సభ ఏర్పాటు కోసం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తొలుత ఆరు గ్యారెంటీల పేరిట, ఇప్పుడు 42 పేజీలతో మ్యానిఫెస్టో తెచ్చిందని, అది ఫోర్ ట్వంటీ మ్యానిఫెస్టో అని ఎద్దేవా చేశారు. సాధ్యం కాని హామీలతో వచ్చేది లేదు, సచ్చేది లేదని విమర్శించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్యులతోపాటు మహిళలు, యువతతో వేర్వేరుగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

– సూర్యాపేట, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ)/సూర్యాపేట టౌన్

3లో..

## పచ్చని ఎవుసంపై

# కాంగ్రెస్ కడుపు మంట

సాగుకు 3 గంటల కరెంట్ చాలట!

10 హెచ్‌పీ మోటర్లు వాడాలంటున్న రేవంత్‌రెడ్డి

వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా అహంకార పూరిత వ్యాఖ్యలు

చిన్న, సన్నకారు రైతులపై భారం మోపే కుట్ర

ఒక్కో 10హెచ్‌పీ మోటర్‌కు అదనంగా రూ.లక్ష ఖర్చు

జిల్లా రైతులపై రూ. 1400 కోట్లకు పైగా అదనపు భారం

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ వ్యాఖ్యలపై రైతన్నల మండిపాటు

6లో..



**వ్యవసాయానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంట్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న అడ్డగోలు వాదనలపై జిల్లా రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది.** వ్యవసాయ రంగం, దాని అవసరాలు, కరెంట్, భూగర్భ జలాలు, పంపు మోటర్లు, వాటి వాడకం ఇలా ఎందులోనూ కనీసం అవగాహన లేదన్నట్లుగా రేవంత్‌రెడ్డి పూటకో తీరుగా మాట్లాడుతుండడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. ముందు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డి దాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరో కొత్త పల్లవి అందుకున్నారు. ప్రస్తుత వ్యవసాయ రంగంలో సాధ్యమే కాని 10హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటర్లు వాడితే మూడు గంటలు చాలదా అని మరో ట్విస్టును ముందుకు తెచ్చారు. వ్యవసాయంలో ఎంత సామర్థ్యం ఉన్న మోటర్లు వినియోగిస్తారు? స్థానికంగా అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను బట్టి ఆ నీటిని తోడేందుకు ఎంత సామర్థ్యం గల మోటర్లు వాడాలి? ఇలాంటి విషయాలు అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి తన డొల్లతనాన్ని ప్రదర్శిస్తున్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ విజన్‌తో గాడిలో పడిన వ్యవసాయాన్ని ఆగం చేసేందుకు ఇప్పటి నుంచే రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని రైతులు అనుమానిస్తున్నారు. మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతుందని ప్రశ్నిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్ల భారం ఎలా భరిస్తారని నిలదీస్తున్నారు. ఉన్న మోటర్లను పక్కనేసి 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటే కనీసం ఒక్కో మోటరుపై ఒక్కో రైతు లక్ష రూపాయల అదనపు భారం మోయాల్సిందే. ఇలా చూస్తే జిల్లాలోనే రైతాంగంపై రూ.1400 కోట్లకుపైగా భారం పడనుంది. ఇవన్నీ ఏమీ ఆలోచించని రేవంత్‌రెడ్డి ఉచిత కరెంట్‌పై అడ్డగోలుగా మాట్లాడడం తగదని రైతులు హెచ్చరిస్తున్నారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్17(నమస్తే తెలంగాణ)*

## సీఎం కేసీఆర్ పాలనలోనే

# పేదల జీవితాల్లో వెలుగులు

బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి

కాంగ్రెస్ గ్యారెంటీలు నమ్మి మోసపోవద్దు

స్వార్థ పూరిత నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి

మోతె మండలంలో బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రచారం



మోతెలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, చిత్రంలో ఎంపీ బడుగుల, బీఆర్ఎస్ నేత శశిధర్‌రెడ్డి

4లో..



నాగారం మండలం డి.కొత్తపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారానికి హాజరైన జనం, మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్ కుమార్



# అభివృద్ధిని చూసి ఓటేయండి

కాళేశ్వరం జలాలతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశాం

సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

మరోసారి ఆశీర్వదిస్తే అర్హులందరికీ దళితబంధు

నాగారం మండలంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రచారం

8లో..